కృష్ణుడు సూర్యుని వంటివాడు. మాయ అంధకారం వంటిది. కృష్ణుడు ఉన్నచోట మాయ నిలువలేదు.

# భగవద్దర్శన్

హరేకృష్ణ ఉద్యమ పత్రిక సంపుటి14, సంచిక 8, డిసెంబర్- 2018, వెల రూ..15/-



## సర్వవిజయకారకమైన గీతోపదేశము

www.krishna.com
www.bhagavaddarsan.org

## భక్తులు స్వయంగా తీర్థస్వరూపులు

## నవ తిరుపతులు

Bhagavaddarshan (Telugu) ILLUSTRATED MONTHLY
Published by ISKCON 29-11-2018

Registered with the Registrar of News papers for India under
MAHTEL/2005/15908, Postal Registered No.TRP/99/2017-2019
LICENCED TO POST WITHOUT PREPAYMENT
No.PMGK/RNP/WPP-02/2017-2019



# ఇంటింట శ్రీల ప్రభుపాదుల గ్రంథాలు

## భగవద్గీత యథాతథము (సరళభాషా గ్రంథము)




ఈ నెల గీతామాసము, అంటే గీతాజయంతి మాసము. భగవద్గీత ఈ జగత్తులో వెలిసిన మాసం. కాబట్టి భగవద్గీతను ఎంత ఎక్కువగా వితరణ చేస్తే అంత ఎక్కువగా మనము గీతాచార్యుని కృపకు పాత్రులమౌతాము. భగవద్గీతను వితరణ చేయడమే కాకుండ భగవద్గీతను అర్థం చేసికోవడానికి శ్రద్ధతో అధ్యయనం చేయడానికి కూడ ఇది మంచి మాసము. ముఖ్యంగా గీతాజయంతి రోజు అందరు గీతాపారాయణము చేయాలి. గీతాధ్యయనానికి భగవద్గీత యథాతథము సరళభాషాగ్రంథము మీకు ఎంతో ఉపయోగకారి అవుతుంది. అందుకే ఈ గ్రంథాన్ని కొనుక్కోండి, అలాగే కొని మీ వాళ్ళకు గీతాజయంతి సందర్భంగా దానం ఇవ్వండి. ఆ విధంగా శ్రీకృష్ణభగవానుని విశేషకృపకు పాత్రులు కండి. హరేకృష్ణ!

## యుగధర్మమైన హరేకృష్ణ మహామంత్రమును జపించండి.... ఆనందించండి



**పంచతత్త్వ మంత్రము** (కనీసం ఒక్కసారి జపించండి)

జయ శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద
శ్రీ అద్వైత గదాధర శ్రీవాసాది గౌర భక్తబృంద



**హరేకృష్ణ మహామంత్రము**

(ప్రతీరోజు కనీసం 108 సార్లు జపించండి)

జపించండి....

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే।
హరే రామ హరే రామ రామ రామ హరే హరే ॥

.....ఆనందించండి





మరిన్ని వివరములకు మీ దగ్గరలోని ఇస్కాన్ మందిరాన్ని సంప్రదించగలరు.

**ఇంటింట శ్రీల ప్రభుపాదుల గ్రంథాలు**
**సుఖశాంతులకు బంగారుబాటలు**

హరేకృష్ణ కమల మందిరం,
హరేకృష్ణ ల్యాండ్, హరేకృష్ణ రోడ్,
ఫోన్: 9703526677, తిరుపతి-517 507.






నమ ఓం విష్ణుపాదాయ కృష్ణప్రేష్ఠాయ భూతలే ।
శ్రీమతే భక్తిసిద్ధాంతసరస్వతీతి నామినే ॥

శ్రీకృష్ణపాదపద్మాశ్రయమును పొంది ఆ దేవదేవునికి అత్యంత ప్రియతములైన శ్రీల భక్తిసిద్ధాంతసరస్వతీ మహారాజులకు గౌరవపూర్వక వందనములను అర్పింతును.

# శ్రీశ్రీరాధా పార్థసారథి మందిరము, అనంతపూర్



అద్భుతమైన రథం నమూనాతో నిర్మించబడి చూడగానే కళ్ళకు, హృదయానికి హత్తుకొనిపోయే దివ్యమైన మందిరమే శ్రీశ్రీరాధాపార్థసారథి మందిరం, ఇస్కాన్, అనంతపురం. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకే తలమానికంలాగా ఉండే ఈ భవ్యమైన మందిరం రాత్రివేళ రంగులతో వెలుగుతూ నవ్యానుభూతులను కలుగజేస్తుంది. నాలుగు ఎత్తైన గుఱ్ఱాలు లాగుతున్నట్లుగా రథం నమూనాతో తయారైన ఈ మందిరంలో శ్రీశ్రీరాధాపార్థసారథి కొలువున్నారు. పార్థసారథి అంటే అర్జునుని రథానికి సారథిగా అయి గీతోపదేశం చేసిన శ్రీకృష్ణుడు. ఆ గీతాచార్యుడే రాధాసమేతుడై కొలువుదీరిన ఈ మందిరము నలువైపులా గీతోపదేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నది.

ఆలయం చుట్టూ చక్కని ఉద్యానవనాలు ఉన్నాయి. అనంతపురం పట్టణంలోని సోములదొడ్డి ప్రాంతంలో నిర్మించబడిన ఈ ఆలయంలో వేదాంతపాఠశాల, గోవింద తినుబండారాల హాలు, కాన్ఫరెన్స్ హాలు, పుస్తక వితరణ దుకాణ సముదాయము ఉన్నాయి. శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ఇక్కడ చాలా ఘనంగా జరుగుతాయి. అనంతపురానికి వెళ్ళినప్పుడు ప్రతియొక్కరు తప్పకుండ దర్శించి దివ్యాశీస్సులు పొందే స్థలమే శ్రీశ్రీరాధాపార్థసారథి మందిరము. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ ఆలయాలలో మొట్టమొదటిసారిగా రథాకృతిలో నిర్మించబడిన మందిరము ఇదే. ఇప్పుడు కురుక్షేత్రంలో ఇదే నమూనాతో రథరూపంలో మందిర నిర్మాణం జరుగుతోంది. ఈ గీతాజయంతి నెలలో మీ అందరికీ శ్రీరాధాసారథి శుభాశీస్సులు కలుగుగాక!

ఓం తత్ సత్!

